# కథ కంచికి

రచన: విశ్వేశ్వరరావు

వకీలు మాధవరావుకి మరవడం అనేది ఓ అలవాటైపోయింది. తాగా ఓనాడు కోర్టుకు వెళ్ళగా తాను ఇంటివద్ద ఏదో వదిలేసి వచ్చినట్టు సంశయం వచ్చింది. గెడ్డంమీద వేళ్ళను నాట్యమాడిస్తూ యోచనచేయ సాగాడు—కానీ ఎదవది ఎంతసేపటికి జ్ఞాపకానికి వచ్చిందికాదూ. పోగా—తాను విచారించవలసిన ఖైదు బోనులో హాజరు చేయపడ్డాడు. ఇహ ఆ ఖైదును విచారించాలి. తప్పని సరిగా, కాని బుర్రమాత్రం మరచిన వస్తువుపైన యోచన చేస్తోంది. అఖరికి ఎటోచ్చి ఆ ఖైదిని విచారించడానికి లేచి నిలపడ్డాడు.

ఖైదికి ప్రశ్నలు వేయుడం ప్రారంభించాడు.

"నీ పేరు?"

"సోమప్ప."

"సోమప్పా! నువ్వు ఆయింటి కెళ్ళినప్పుడు ఆ యిల్లు తెరుబడేవుంది కదూ?"

"అవునండి."

"ఇంట్లో ప్రవేశించినతోటే ఏం చేశావు?"

"నేనా ఇంటో జొరబడితే కదూ ఏదో ఒకటి చేయడానికి?"

"ఏమిటీ! నువ్వింటి కెళ్ళినప్పుడు ఇల్లు తెరువబడీ వుందంటున్నావు. మరి ఇప్పుడు లోపలి కెళ్ళ లేదంటున్నావు. అంతా అవకతవకలుగా జవాబిస్తున్నావే?"

ఖైదు మౌనం వహిస్తాడు.

"అది అలా వుండనీ—నీవు పెకాన్ని ఎత్తుకొన్నప్పుడు ఇనప్పెట్టి తెరచేవుందా? మూయబడి వుందా?"

"తెరిచేవుంది లాగుంది."

ఈ సమయంలో వకీలు మాధవరావుకి తాను ఇంటివద్ద మరచి వచ్చిందేదో జ్ఞాపకాని కొచ్చింది—ఈ విషయాన్ని ఉదాహరణగా ఓ కథలాగా చెపుదామని—

"లా వుందేమిటి? నేనోహటి చెప్పుతా వినూ."

నేను కోర్టుకు రావడంలో నా మనీపర్సుని ఇంట్లోవచ్చే తొందరలో టేబిల్ పైన 'రమ్యకళా' పుస్తకంక్రింద వుంచి వచ్చేశాను—"అక్కడే నా మనిపర్సుని వదలివచ్చినవాడిలా గుంది" అని నేనన డంలో అర్థముందీ? అలాగా మరి ఇప్పుడూ నీవు ధనాన్ని తీసుకొన్నప్పుడు ఇనపెట్ట తెరవబడీ వుందా? మూయబడీవుందా! ఏదో ఒహటి స్పష్టంగా చెప్పేయ్."

ఖైది మళ్ళీ మౌనంగావుండి పోతాడు.

కేసు వాయిదా వేశారు.

మాధవరావు ఇంటి కెళ్లాడూ. ఆయనగారి భార్య ఎదురుగావచ్చి. "ఏమండి మనిపర్సు మీకు వచ్చిచేరిందా?" అని అడిగింది—

మాధవరావు ఉలిక్కిపడి—"మనిపర్సేమిటి—నాకు వచ్చిచేరడం ఏమిటి? ఎవరిచేతికిచ్చి పంపావు." అని భార్య నడిగాడూ.

"మీరే కదూ తీసుకరమ్మని మనిషి నంపారు. నాకూడా మీరెక్కడ వుంచింది తెలియదాయె. టేబిల్ పైనా 'రమ్యకళా' పుస్తకంక్రింద వుంచి వచ్చారంటు తీసుకరమ్మన్నారు" అని అడిగి యెవరో మీపర్సుని పట్టుకెళ్లారు.

మాధవరావుకి తాను నలుగురియెదుట కోర్టులో మచ్చుకి తనవిషయం కథలాగా చెప్పిన విషయం—అప్పుడు జ్ఞాపకాని కొచ్చింది.

---

చేసేసరికి పొద్దుకూకింది. సొంత డబ్బా వాయిద్దామని వచ్చిన భీమేశ్వరరావుగారు ఇక లాభంలేదని తెలుసుకొని, అక్కడ కూర్చున్నంతసేపు ముళ్ళమీద కూర్చున్నట్లు ఫీలయి, హాస్టలుకు పోదామురమ్మని నన్ను తొందర చేయటం మొదలెట్టారు.

విశ్వనాధరావు బలవంతపెట్టినా వుండకుండా హాస్టలు దోవ పట్టాము.

మధ్య ట్రాములో భీమేశ్వరరావు కొంచెం సేపు చాల గంభీరంగా కూర్చొని నాతో మాట్లాడలేదు. ధోరణి కొంచెం తగ్గిందని నేను సంతోషపడ్డాను.

కాని నా సంతోషం ఎక్కువసేపు వుండలేదు. ఇంతవరకూ ఊరుకొన్న భీమేశ్వరరావుగారు "అసలు మెడికల్ కాలేజిలో సీటు దొరకుతే బాగుండేదండి? నాకు దొరికేదే ఏమైందంటే..." అని ఉపోద్ఘాతం యిచ్చి,

వారు యింటర్మీడియటు ప్యాసయింది మొదలు కాలేజిలో చేరిందాకా చేసిన ధీరకృత్యాలు నాకు పది హేడ్ సారి వినిపించటం మొదలెట్టారు.